RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 63 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26 సోమవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంజనేయులుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ మే 25 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు సంగనమోని బాలపీరు సోదరుడు ఆంజనేయులు అనారోగ్యం తో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈవిషయం తెలిసి నేడు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి ఆంజనేయులుని పరామర్శించి ఆరోగ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## ప్రమాదకరంగా టెలిఫోన్ డబ్బా

- ప్రధాన చౌరస్తాలో ప్రజలకు ఇబ్బందిగా మారిన వైనం



మహేశ్వరం మే 25 (నగరనిజం) :బిఎస్ఎన్ఎల్ సంస్థకు చెందిన టెలిఫోన్ డబ్బా గత నెల రోజులుగా ప్రధాన రహదారిపై ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో గత నెల రోజుల క్రితం ఓ లారీ ప్రమాదవశాత్తు టెలిఫోన్ డబ్బాతో పాటు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ అధికారులు స్తంభాన్ని తొలగించారు. కానీ బిఎస్ఎన్ఎల్ అధికారులు కనీసం అటువైపు కూడకన్నెత్తి చూడకపోవడంతో స్థానిక పండ్ల వ్యాపారులతో పాటు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ప్రమాదకరంగా మారిన టెలిఫోన్ డబ్బాను తొలగించాలని స్థానిక ప్రజలతోపాటు వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## శంషాబాద్ లో ఘనంగా మడపతి పరమేశ్వరి నరేందర్ జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- బీఆర్ఎస్ నాయకురాలు పరమేశ్వరి నరేందర్ కు అభినందనలు తెలిపిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- జన్మదినం సందర్భంగా తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించిన పరమేశ్వరి నరేందర్





రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి మడపతి పరమేశ్వరి నరేందర్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.బి.నగర్ కాలనీలో నిర్వహించిన పరమేశ్వరి నరేందర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆర్.బీ.నగర్ కాలనీలో పరమేశ్వరి నరేందర్ అభిమానులతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పరమేశ్వరి నరేందర్ చేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తోపాటు ఆ పార్టీ నేతలు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి అభినందించారు. మరోవైపు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పరమేశ్వరి నరేందర్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆల్బమ్ సాంగ్ ను కార్తీక్ రెడ్డి స్వయంగా లాంచ్ చేశారు. ఈ నేపథ్యంలో జన్మదిన వేడుకల సంబరాలతో పరమేశ్వరి నరేందర్ నివాస ప్రాంగణం సందడిగా మారింది. మరోవైపు గులాబీ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, మల్కారం సహకార బ్యాంకు చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బూరుకుంట సతీష్, గులాబీ పార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, బి. ఎన్ మల్లేష్ ముదిరాజ్,చిన్న గండు రాజేందర్, రాఘవేందర్ రెడ్డి, గౌస్ పాషా, ఆర్కే రమేష్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, వెంకట్ రెడ్డి,చిలకమర్రి పరంధాములు, చిన్న గండు భాస్కర్,గుంటి చరణ్,పల్లెమోని సురేందర్ తదితర నేతలు కార్యకర్తలు పరమేశ్వరి నరేందర్ కు శాలువా కప్పి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మణికొండ జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు



మే 25,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా మణికొండ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 1999-2000 బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నప్పుడు విద్యార్థులు ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు.అదేవిధంగా పాఠశాలలో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. అదేవిధంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ,శంకరప్ప,నారాయణరెడ్డి,వసుంధర,కళావతి,రవికుమార్ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## -తల సేమియా బాధితుల కోసం రక్తదానం చేయండి -మడపతి పరమేశ్వరి నరేందర్

- జన్మదిన సందర్భంగా ఆర్బి నగర్ లో రక్తదాన శిబిరం నిర్వహించిన పరమేశ్వరి
- రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేత





రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి) :తుల సేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి మడపతి పరమేశ్వరి నరేందర్ పిలుపునిచ్చారు. ప్రతి ఏటా రక్తం అందక ఎందరో తల సేమియా బాధిత చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువతను ఆమె అభినందించారు. ఆదివారం నాడు త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి మడపతి పరమేశ్వరి నరేందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి ఆర్ బి నగర్ లోని తన నివాసం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తల సేమియా బాధితుల సహాయార్థం నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. వెండికొండ సిద్దేశ్వర ఆలయ పూజారులు సైతం రక్తదాన శిబిరంలో పాల్గొని తల సేమియా బాధితుల కోసం రక్తదానం చేశారు.రక్తదానం చేసిన యువతకు త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మడపతి పరమేశ్వరి నరేందర్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పరమేశ్వరి నరేందర్.... తల సేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఏటా త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే ఆదివారం నాడు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా తన జన్మదినం సందర్భంగా తల సేమియా బాధితుల కోసం రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతతో పాటు వెండికొండ సిద్దేశ్వరాలయం ఆలయ పూజారులు మడపతి మహేష్,మడపతి ప్రవీణ్ నందీశ్వర్,వినోద్,ప్రవీణ్ ను పరమేశ్వరి నరేందర్ అభినందించి వారికి కృతజ్ఞతలు చెప్పారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తల సేమియా బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చాలామంది చిన్నారులు సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని పరమేశ్వరి నరేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తల సేమియా బాధితులను ఆదుకోవడానికి సామాజిక బాధ్యతగా త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి త్రినేత్ర ఫౌండేషన్ ద్వారా పరమేశ్వరి నరేందర్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## సామల యాదగిరి ఉపాధ్యాయులకు స్ఫూర్తి ప్రదాత

- పీఆర్టీయూ మండల అధ్యక్షులు వరకాల పరమేష్
- ఇబ్రహీంపట్నంలో సామల యాదగిరి 23వ వర్ధంతి



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : సామల యాదగిరి ఉపాధ్యాయులకు స్ఫూర్తి ప్రదాత అని పీఆర్టీయూ మండల అధ్యక్షులు వరకాల పరమేష్ అన్నారు. పీఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి 23వ వర్ధంతిని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పీఆర్టీయు టీఎస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ వరకల పరమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామల యాదగిరి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి మండలాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం, ఉపాధ్యాయుల్లో వృత్తి నిబద్ధతను, పెంపొందించేందుకు, విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం పీఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ఆచరణీయమైన మార్గంలో ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యల సాధన కోసం పిఆర్టియు టిఎస్ నిరంతరం పని చేస్తుందన్నారు. ఉపాధ్యాయ సమస్యల కోసం పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల బాధ్యులు ఆనంద్ కుమార్, మహేష్, గోవర్ధన్ యాచారం మండల అసోసియేట్ అధ్యక్షులు హరిప్రసాద్ పాల్గొన్నారు.



నగరనిజం

26 సోమవారం,మే,2025

# శంషాబాద్‌లో ఆర్కాన్ ఆసుపత్రి వైద్యుల అద్భుతం

- చెస్ట్ బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న యువకుడికి ప్రాణం పోసిన వైద్యులు
- డాక్టర్ అరుణ్ కనకాల, డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి సారధ్యంలో 8 గంటల పాటు రోగికి శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణం పోసిన వైద్యులు
- దేశంలోనే అరుదైన కేసుగా ప్రకటించిన డాక్టర్ అరుణ్ కనకాల జప్రాణం పోసిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపిన రోగి కృష్ణ
- రోగి మొయినాబాద్ వాసి


















రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో ఆర్కాన్ ప్రైవేట్ ఆస్పత్రి వైద్యుల బృందం అద్భుతం సృష్టించింది. చాతి బోన్ క్యాన్సర్ తో ప్రాణపాయ స్థితిలో ఉన్న రోగికి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణం పోశారు ఆర్కాన్ ఆసుపత్రి వైద్యులు. ఈ మేరకు అమెరికా నుండి హైదరాబాద్ వచ్చిన డాక్టర్ అరుణ్ కనకాల (సీటీవీఎస్), ఆర్కాన్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి (ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు డైరెక్టర్) సారథ్యంలోనిఆరుగురు వైద్యుల బృందం దాదాపు 8 గంటల పాటు శ్రమించడం ద్వారా ఈ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి రోగి కృష్ణ కు ప్రాణం పోయడం ద్వారా అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. మరోవైపు శస్త్ర చికిత్స అనంతరం కోలుకున్న కృష్ణ ను ఆదివారం నాడు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడంతో బతుకు జీవుడా అంటూ ఇంటి ముఖం పట్టాడు కృష్ణ. అయితే ఈ కేసు దేశంలోకెల్లా అరుదైనదిగా అమెరికా నుండి హైదరాబాద్ వచ్చిన సీటీవీఎస్ వైద్య నిపుణుడు డాక్టర్ అరుణ్ కనకాల ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం నాడు శంషాబాద్ లోని ఆర్కాన్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు వైద్యుల బృందం.వివరాల్లోకి వెళితే.....రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే యువకుడు గత కొంతకాలంగా చెస్ట్ పెయిన్ తో బాధపడుతున్నాడు. ఎన్నో ఆసుపత్రులు తిరిగి వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది.దీంతో బాధితుడి కుటుంబం కృష్ణను శంషాబాద్ లోని ఆర్కాన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. అయితే వైద్య పరీక్షల్లో కృష్ణకు చెస్ట్ బోన్ క్యాన్సర్ అని తేలడంతో కుటుంబ సభ్యుల గుండెల్లో పిడుగుపడ్డంత పనైంది. దీంతో కృష్ణ బతకడం కష్టమని అంతా ఆశలు వదులుకున్నారు. అయితే ఈ కేసును చాలెంజ్ గా తీసుకున్న ఆర్కాన్ ఆసుపత్రి వైద్యుల బృందం డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వ్యవహారాన్ని అమెరికాలో ప్రముఖ వైద్య నిపుణుడైన డాక్టర్ అరుణ్ కనాల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ చేరుకున్న డాక్టర్ అరుణ్ కనాల అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించడం ద్వారా కృష్ణకు ప్రాణం పోయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు డాక్టర్ అరుణ్ కనాల(సీటీవీఎస్) సారధ్యంలో డాక్టర్ మధు వినయ్ (ప్లాస్టిక్ సర్జన్), డాక్టర్ బి.వంశీ మోహన్ (ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ ఖదీర్ హైమద్ (క్రిటికల్ ఇంటెన్సివ్ కేర్ స్పెషలిస్ట్), డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి (ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు డైరెక్టర్) బృందం సుమారు 8 గంటల పాటు శ్రమించి ఈ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. దేశంలోనే అరుదైన కేసు కావడంతో రోగి కృష్ణకు శస్త్ర చికిత్స ద్వారా చెస్ట్ బోన్ తొలగించి ట్రీట్మెంట్ చేసినట్లు డాక్టర్ అరుణ్ కనాల, డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి, డాక్టర్ మధు వినయ్, డాక్టర్ బి వంశీ మోహన్, డాక్టర్ ఖదీర్ హైమద్ ప్రకటించారు. భారతీయ వైద్యరంగంలో ఇదో అద్భుతమని డాక్టర్ అరుణ్ కనాల వెల్లడించారు. ఆర్కాన్ ప్రైవేట్ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు ఉండడం మూలంగా ఈ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించగలిగామని ఆయన అభిప్రాయపడ్డారు. శస్త్ర చికిత్స నిర్వహించడం ద్వారా క్యాన్సర్ సోకిన చెస్ట్ బోన్ ను తొలగించి దాని స్థానంలో ప్రత్యామ్నాయ ఎముకను అమర్చడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఏడు రోజుల చికిత్స అనంతరం కృష్ణ కోలు కోవడంతో ఈరోజు డిశ్చార్జ్ చేస్తున్నట్లు డాక్టర్ అరుణ్ కనాల ప్రకటించారు. మరోవైపుఆర్థిక స్తోమత లేని ఎందరో నిరుపేదలకు ఈ అద్భుత శస్త్ర చికిత్స ఎంతో భరోసా కల్పించిందని డాక్టర్ అరుణ్ కనాల చెప్పారు.

**• కేసును చాలెంజ్ గా తీసుకున్నాం - డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి**

అరుదైన చెస్ట్ బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న కృష్ణ కు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణం పోయడం గర్వంగా ఉందని ఆర్కాన్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి ప్రకటించారు. డాక్టర్ వంశీ సహకారంతో రోగి కృష్ణ తమను సంప్రదించాడని, ఈ నేపథ్యంలో డాక్టర్ అరుణ్ కనాల ఇచ్చిన భరోసాతో ఈ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన చెప్పారు. సమిష్టి కృషితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కృష్ణకు ప్రాణం పోయడం తమకు గర్వకారణంగా ఉందని డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ అరుదైన శస్త్ర చికిత్స ద్వారా శంషాబాద్ తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఒక భరోసా కల్పించగలిగామని డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కృష్ణ కుటుంబ సభ్యులు వివిధ కార్పొరేట్ ఆసుపత్రులను సంప్రదించిన అనంతరం ఆర్థిక స్తోమత లేని కారణంగా తమ ఆసుపత్రికి రావడంతో కేవలం 70 శాతం ఖర్చుతో ఈ శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి వివరించారు. మరోవైపు ఈ అరుదైన శస్త్ర చికిత్సలో తాము భాగస్వాములం కావడం గర్వంగా ఉందని డాక్టర్ మధు వినయ్ (ప్లాస్టిక్ సర్జన్), డాక్టర్ బి వంశీ ( ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ ఖదీర్ హైమద్ (క్రిటికల్ అండ్ ఇంటెన్సివ్ కేర్ స్పెషలిస్ట్) అభిప్రాయపడ్డారు. అరుదైన శస్త్ర చికిత్స అనంతరం కృష్ణ కోలుకోవడం ఆనందంగా ఉందన్నారు.

**• ఆసుపత్రి వైద్యులకు రోగి కుటుంబం కృతజ్ఞతలు**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న కృష్ణకు అరుదైన శస్త్ర చికిత్స ద్వారా ప్రాణం పోసిన ఆర్కాన్ ఆసుపత్రి వైద్యుల బృందానికి రోగి కృష్ణ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. ఆస్పత్రిలోని వైద్యులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది తమను కంటికి రెప్పలా చూసుకున్నారని వారు పేర్కొన్నారు. జీవితం పై ఆశలు వదులుకున్న తరుణంలో డాక్టర్ అరుణ్ కనాల ఆధ్వర్యంలో ఆర్కాన్ ఆసుపత్రి వైద్యుల బృందం తనకు ప్రాణం పోసి పునర్జన్మను ప్రసాదించాలని రోగి కృష్ణ పేర్కొన్నారు. మీడియా సమావేశం అనంతరం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన కృష్ణ.... బతుకు జీవుడా అంటూ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముఖం పట్టాడు.

# ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా పూర్వ విద్యార్థులు

- అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి 73,500 రూపాయల ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు



మే 25,మహబూబ్ నగర్ (నగరనిజం ప్రతినిధి)ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి 73,500 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న కౌకుంట్ల మండలం పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1993-94 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు.పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి బాలస్వామి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, బాలస్వామి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చారు.తమకు తోచినంత పోగుచేసి ఆదివారం బాలస్వామి కుటుంబానికి నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ బ్యాచ్ లో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాము సాహయం చేసుకుంటామని తెలిపారు.1993- 94 పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించి,మానవత్వంతో పాటు స్నేహం విలువ చాటుకున్నారని పలువురు గ్రామస్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి,శంకర్,కృష్ణ సాగర్,రాజు గౌడ్,వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పెద్దషాపూర్ వద్ద పోలీసుల పైకి దూసుకెళ్లిన లారీ

- హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ మృతి, మరో ముగ్గురు కానిస్టేబుళ్ళకు లకు తీవ్ర గాయాలు
- శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో విషాదఛాయలు
- విజయ్ కుమార్ కు నివాళి అర్పించిన శంషాబాద్ డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తదితర పోలీసు సిబ్బంది
- పోలీసుల అదుపులో లారీ డ్రైవర్ రమేష్ కాంబ్లే














లారీ డ్రైవర్ రమేష్ కాంబ్లీ

రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద ఓ కర్ణాటక లారీ బీభత్సం సృష్టించింది. రోడ్డు ప్రమాదం నేపథ్యంలో రోడ్డుపై విధినిర్వహణలో ఉన్న పెట్రోల్ మొబైల్ పోలీసుల పైకి దూసుకెళ్లిన లారీ... ఓ హెడ్ కానిస్టేబుల్ ఉసురు తీసింది. ఈ ప్రమాదంలో శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు కానిస్టేబుల్స్ తో పాటు హెూంగార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరోవైపు ప్రమాదానికి కారకుడైన కర్ణాటక లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో పెద్ద షాపూర్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రమాదం నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే శంషాబాద్ పెట్రోల్ మొబైల్ - 1 సిబ్బంది తో పాటు హైవే ట్రాఫిక్ మొబైల్- 2 సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు ప్రమాద వివరాలు సేకరించిన పోలీసు సిబ్బంది... ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. అయితే ఇంతలో వెనకాలే వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ (కే.ఏ 56 6439) అదుపుతప్పి పోలీస్ మొబైల్ వాహనాలను ఢీ కొట్టుకుంటూ పోలీసుల పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ డి. విజయ్ కుమార్ (హెచ్ సి 3653) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ట్రాఫిక్ మొబైల్-2 హెడ్ కానిస్టేబుల్ (ఏ ఆర్ హెచ్ సి -1040) తో పాటు డ్రైవర్ శ్రీనివాస్ (హెచ్ జి - 1969) కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి రక్తసిక్తమయింది. సమాచారం అందుకున్న వెంటనే ఇతర సిబ్బంది ఘటనా స్థలాన్ని సందర్శించి విజయ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని ఆసుపత్రికి తరలించారు. మరోవైపు తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుల (కానిస్టేబుల్స్) ను శంషాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ రమేష్ కాంబ్లె ను పోలీసులు అరెస్టు చేశారు. డ్రైవర్ జాగ్రత్తగా మితిమీరిన వేగంతో లారీని నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉండగా ప్రమాదంలో మృతి చెందిన శంషాబాద్ హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ 2006 బ్యాచ్ కు చెందినవాడు. విజయ్ కుమార్ స్వస్థలం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుర్వగూడ గ్రామం.

# విజయ్ కుమార్‌కు కన్నీటి వీడ్కోలు పలికిన పోలీసు సిబ్బంది

- పోలీసు లాంఛనాలతో ముగిసిన హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ అంత్యక్రియలు
- షాబాద్ (మం) లోని కుర్వగూడ లో విజయ్ కుమార్ కు ఘనంగా నివాళి అర్పించిన శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్,ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐ నరేందర్ రెడ్డి, శంషాబాద్ పోలీస్ సిబ్బంది
- విజయ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ భరోసా





రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ అంత్యక్రియలు పోలీసు లాంఛనాలతో ముగిసాయి. విజయ్ కుమార్ స్వగ్రామం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుర్వగూడ లో పోలీసు సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులు అభిమానుల అశ్రునయనాల మధ్యన ఆదివారం సాయంత్రం హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ అంత్యక్రియలను నిర్వహించారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి సహా శంషాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, 2006 బ్యాచ్ కు చెందిన సహచర పోలీసులు విజయ్ కుమార్ భౌతిక కాయానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొని విజయ్ కుమార్ కు కన్నీటి వీడ్కోలు పలికారు. పోలీసు లాంఛనాలతో స్థానిక స్మశాన వాటికలో విజయ్ కుమార్ అంత్యక్రియలు నిర్వహించారు. విజయ్ కుమార్ భౌతికకాయానికి సంతాప సూచకంగా పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు.

**• విజయ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం - శంషాబాద్ డీసీపీ రాజేష్**

రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ విజయ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆయన కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రోడ్డు ప్రమాదానికి గురి కావడం అత్యంత బాధాకరమన్నారు.

# హమీదుల్లా నగర్‌లో ముగిసిన ప్రీమియర్ లీగ్ సీజన్ 9 పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్,బీజేపీ నేత కేసారం రాజు యాదవ్
- యువత క్రీడల్లో రాణించాలని సతీష్ యాదవ్, రాజు యాదవ్ పిలుపు






రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రజలు): యువత క్రీడల్లో రాణించాలని హమీదుల్లా నగర్ మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్, బీజేపీ సీనియర్ నేత కేసారం రాజు యాదవ్ పిలుపునిచ్చారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. మరోవైపు క్రీడాకారులను ప్రోత్సహించడానికి తమ వంతు సహకారం అందిస్తామని సతీష్ యాదవ్, రాజు యాదవ్ భరోసా ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని హమీదుల్లా నగర్ వద్ద గడిచిన నాలుగు రోజులుగా హమీదుల్లా నగర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 9 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ ప్రీమియర్ లీగ్ పోటీల్లో టీమ్స్ రైజింగ్ స్టార్స్, హమీదుల్లా నగర్ బుల్స్, హవీదుల్లా నగర్ కింగ్స్, హమీదుల్లా నగర్ ఈగల్స్ జట్లు తలపడ్డాయి. అయితే ఆదివారం నాడు జరిగిన ఫైనల్ పోటీల్లో హమీదుల్లా నగర్ కింగ్స్, హమీదుల్లా నగర్ ఈగల్స్ జట్లు తలపడ్డాయి. హెూరా హెూరీగా జరిగిన ఫైనల్ పోటీల్లో హమీదుల్లా నగర్ కింగ్స్ జట్టుపై హమీదుల్లా నగర్ ఈగల్స్ జట్టు విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ వేడుకకు స్థానిక మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ తో పాటు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత రాజు యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరై విన్నర్స్ (హమీదుల్లా నగర్ ఈగల్స్) జట్టు తో పాటు రన్నర్స్ గా నిలిచిన (హమీదుల్లా నగర్ కింగ్స్) జట్టు సభ్యులకు మెమెంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సతీష్ యాదవ్, రాజు యాదవ్.... గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. యువత క్రీడల్లో రాణించి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని వట్టెల సతీష్ యాదవ్, కేసారం రాజు యాదవ్ పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించే యువతకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని వారు హామీ ఇచ్చారు. క్రీడల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అందువల్ల యువత క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని సతీష్ యాదవ్, రాజు యాదవ్ క్రీడాకారులకు దిశా, నిర్దేశం చేశారు.

# కవిత లేఖతో కాంగ్రెస్‌కి వచ్చే నష్టంఏం లేదు...

- తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ బలంగానే ఉంటది
- కవితకవిత ఎపిసోడ్...బీజేపీ కి బలం పెంచేలా ఉన్నాయి...
- సిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ మే 25 (నగరనిజం న్యూస్ ) : కవిత లేఖ తో కాంగ్రెస్ కి వచ్చే నష్టంఏం లేదని, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ బలంగానే ఉంటదని పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. హైదరాబాద్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత కేసిఆర్ కి పదేళ్లు అవకాశం ఇచ్చారు .. తర్వాత కాంగ్రెస్ కి ఇచ్చారు కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఇబ్బంది లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్లు ఉంది అన్ని రాజకీయ పార్టీల్లో అంతర్గత విషయాలు ఉంటాయి వారం నుండి కవిత రాసిన లేఖల గురించి చర్చ జరుగుతుంది కేసీఆర్ కుటుంబం లో లేఖల కలకలం.. నడుస్తుంది . ఏదో జరుగుతుంది అనే చర్చ నడిసింది. కవిత ఎపిసోడ్ పై రకరకాల వార్తలు వస్తున్నాయి కవిత కొత్త పార్టీ అనే చర్చ నడుస్తుందిబలంగా లేని పార్టీ బీజేపీ పార్టీ అన్ని అన్నారు.. కేసీఆర్ కి రాష్ట్ర విభజన అంశం తో ఓటేశారు . కాంగ్రెస్ కి పాలన చూసి ఓటేస్తారు ప్రజలు ఇందిరా గాంధీ మొదలు కొని...సోనియా..రాహుల్ గాంధీ వరకు మంచి పరిపాలన అందిస్తారు అని అవకాశం ఇస్తున్నారన్నారు.. మతం పేరుతో .. బీజేపీ రాజకీయం చేస్తుంది రాష్ట్ర రాజకీయాల్లో ముందు కాంగ్రెస్.. రెండో స్థానంలో బిఆర్ఎస్ మూడో స్థానం లో బీజేపీ ఉంది కేసీఆర్ కుటుంబ పంచాయతీ..రాజకీయంగా వాళ్లకు నష్టందాని నుండి ఎలా బయట పడాలి అనేది వాళ్ళు చూస్తున్నారుకుటుంబ తగాదా తో బిఆర్ఎస్ క్యాడర్ డిసప్పాయింట్ అవుతారు... ఆ క్యాడర్ బీజేపీ వైపు వెళ్లే అవకాశం ఉంటుందికవిత లేఖ తో బిఆర్ఎస్ క్యాడర్..లీడర్స్ బీజేపీ వైపు వెళ్లే ప్రమాదం ఉందిఎవరికి వాళ్ళు నేను ఏదో అనే ఫీలింగ్ మంచిది కాదుఎవరు ఒప్పుకున్నా..ఒప్పుకోకపోయినా కేసీఆర్.. కేసీఆరేఆయనతోనే ఆ పార్టీకి ఉనికి.. కేటీఆర్...హరీష్..కవిత ల వల్ల ఏం కాదుకవిత స్వతహాగా లీడర్ కాదు.కేసీఆర్ నీ దేవుడు అంటూనే...కవిత ఏ చెట్టు నీడలో బతుకుతున్నారు... ఆ చెట్టు నరికేస్తున్నదికూర్చున్న చెట్టు కొమ్మని నరికినట్టు ఉంది కవితకవిత ఎపిసోడ్...బీజేపీ కి బలం పెంచేలా ఉన్నాయి...అంత రాజకీయ ఆలోచన లేదా..?కేసీఆర్ నీ దేవుడు అంటూనే...రాజకీయ జీవిత సమాధి చేస్తున్నావు కవిత కవిత డిప్రెషన్ లో ఉండి...తొందర పడి లేఖ విడుదల చేశారు బీజేపీ నీ పెంచి పోషించే పరిస్థితి లో ఉన్నారు కాంగ్రెస్ నేతలు అలెర్ట్ అవ్వాల్సిన సమయం వచ్చింది లేఖలు లీకులు మీడియా లో లైవ్ లో కనిపిస్తాయి కానీ.. బిఆర్ఎస్ రాజకీయ ఆత్మహత్య చేసుకుని.. బీజేపీ నీ పెంచే పని జరుగుతుందికేసీఆర్ లేకుంటే బిఆర్ఎస్ లేదు.. కేసీఆర్ నీ దేవుడు అంటూనే కొంప ముంచుతుంది రాష్ట్రంలో ఉనికి లేని బీజేపీ నీ...మీ ఇంట్లో పంచాయతీ మూలంగా బిజెపి కి బలం ఇచ్చే ప్రయత్నం భవిష్యత్ నీ దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అలెర్ట్ అవ్వాలికవిత తండ్రి మీద దండయాత్ర చేస్తూ... కేసీఆర్ కొంప ముంచి బీజేపీ కి బలం ఇస్తుందన్నరు.

# అబ్దుల్లాపూర్మెట్ బీజేవైఎం మండల అధ్యక్ష పదవికి తీవ్రమైన పోటీ...?

- అధిష్టానం అంకుష్ ముదిరాజ్ వైపు మొగ్గు...?




అబ్దుల్లాపూర్ మెట్ / నగర నిజం : అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఈ పదవి కోసం బీజేపీ, బీజేవైఎం యువనేతలు మధ్య విశేష ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అంకుష్ ముదిరాజ్ ను ఎంపిక చేయాలన్న వాదనలు బీజేపీ వర్గాల్లో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆయనకు స్థానికంగా గల ప్రజాదరణ, యువతతో ఉన్న సాన్నిహిత్యం, మోడీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సామర్థ్యం అధిష్టానం దృష్టిలో కీలకంగా మారాయి. అంకుష్ ముదిరాజ్ యువతలో ప్రత్యేక గుర్తింపు సాధించారని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని పలువురు బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఆయనకు అధ్యక్ష పదవి ఇస్తే బీజేపీకి స్థానిక స్థాయిలో మరింత బలపడే అవకాశం ఉందని అనేక వర్గాల భావన. మరోవైపు, ఈ పదవి కోసం మరికొంత మంది యువనాయకులు కూడా ఆసక్తి కనబరిచినప్పటికీ, అధిష్టానం అంకుష్ ముదిరాజ్ పైనే దృష్టి సారించిందని సమాచారం. మొత్తంగా, అబ్దుల్లాపూర్‌మెట్ మండల బీజేవైఎం అధ్యక్ష పదవిని మరింత ఉత్కంఠతరం అవుతున్నాయి. పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే నిర్ణయం తీసుకోనుండగా, అంకుష్ ముదిరాజ్ పేరు ఖరారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

# తోళ్ల సత్యం మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోళ్ళ సత్యం కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఖమ్మం: మే 25, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్ధేపల్లి గ్రామంలో గుండెపోటుతో అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వారి తాతల, తల్లిదండ్రుల నాటి నుండి కాంగ్రెస్ పార్టీ ఉగ్గుపాలతో పెరిగిన, కరుడు కట్టిన కాంగ్రెస్ వాదిగా, వారు వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసి, వారు తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కాంగ్రెస్ పార్టీ కొరకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కొరకు ఎంతో శ్రమించి, ఇప్పటివరకు పార్టీలోనే కొనసాగుతూ అందరికీ తలలో నాలుక లాగా మెలుగుతూ, పసిపిల్లవాని నుండి పండు ముసలి అవ్వ తాత వరకు ప్రతి ఒక్కరుని నవ్వుతూ పలకరిస్తూ సుర్దేపల్లి గ్రామ ప్రజల హృదయాలలో మహెూన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోళ్ళ సత్యం పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీమణులు అనేకమంది పాల్గొని పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తోళ్ల సత్యం మరణం చాలా బాధాకరం, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, రాయబారపు గురవయ్య, అశోక్, నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దారా బాలరాజు పార్థివదేహానికి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.




ఖమ్మం: మే 25, ( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని ఆత్కూరు గ్రామంలో గుండెపోటు తో మరణించిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు భౌతిక కాయానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వారి సతీమణి మల్లు నందిని విక్రమార్క కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం: మే 25, ( నగర నిజం ప్రతినిధి ):తిరుమలాయపాలెం మండలం,హైదర్ సాయిపేట,పడమటి తండా గ్రామంలో గుగులోత్. సోటి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొనీ వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ నాయకులు చీమ్ల యు రాంబాబు రవి నవీన్ తదితరులు పాల్గొన్నారు.**

# విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ 9వ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్ మే 25(నగర నిజం న్యూస్)విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ 9వ వార్షికోత్సవ వేడుకలు బాగ్ లింగంపల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. సెంటర్ సంస్థాపకులు మరియు కవి విశ్వనాధుల పుష్పగిరి కవిత సంపుటం 'గండ దీపం' ఈ సందర్భంగా అతిధుల చేతుల మీదుగా ఆవిష్కృతమైనది. సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అతిధుల ఉపన్యాసాల అనంతరం, విశ్వకర్మ లెజెండ్ అవార్డుల ప్రదానం జరిగింది. ప్రముఖ సామాజిక సేవా సంస్థ వెస్సో ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షులు బంగారు తాతారావును ముఖ్య అతిథి, ఆర్థిక నేరాల సహాయ పోలీస్ కమిషనర్ సిసిఎస్ హైదరాబాద్ కమ్మరిపల్లె మల్లికార్జున కిరణ్ కుమార్, డాక్టర్ కేఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షులు కొండపి ఎస్ వి గణేష్ బాబు మరియు ఇతర ప్రభృతుల చేతుల మీదుగా విశ్వకర్మ లెజెండరీ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ బంగారు శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో పేద పంచ వృత్తుల వారికి విద్య, వైద్యం, వివాహం, మహిళా సాధికారత, ప్రకృతి విపత్తులలో సహాయ కార్యక్రమాలు వంటి సామాజిక సేవలు విశేషముగా అందజేస్తున్న వెస్సో ట్రస్ట్ సేవలను గుర్తించి, ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావును విశ్వకర్మ లెజెండ్ అవార్డుతో సత్కరించినందుకు తమ ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ విశ్వకర్మ, సెక్రటరీ సొల్లేటి ప్రభాకరాచారి వెస్సో ట్రస్ట్ సలహాదారులు వింజరపు గోవిందరావు, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వెదురుపర్తి శ్రీమంగేష్, తదితర ప్రభృతులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ.



మెదక్ బ్యూరో/ నగర నిజం:: తూప్రాన్, మే 24.తూప్రాన్ మండల కార్యాలయంలో కళ్యాణ లక్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎం ఎల్ సి. యాదవ రెడ్డి అధికారికంగా హాజరై వారి చేతుల మీదుగా 163 చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు, వీరితో పాటు కాంగ్రెస్ మాజీ ఎంఎల్ఏ. నరసారెడ్డి పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తోందని వారన్నారు, ఇందులో కాంగ్రెస్ నాయకులు, ఎలక్షన్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ నేతలు పల్లెర్ల రవీంద్ర గుప్తా, భగవాన్ రెడ్డి, మామిళ్ళ కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు గౌడ్, జింక కృష్ణ, విశ్వరాజ్, సందాని, హైమద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజ చేస్తున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి మే 25 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదవాడి సొంతింటి కల ఊహ గానే మిగల కుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని అన్నారు. త్వరలోనే మరి కొన్ని ఇండ్లు అదనంగా తీసుకొచ్చి అర్హులైన పేదలకు కానుకగా అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,కౌన్సిలర్స్ హేమ దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జయమ్మ జనార్దన్ చారి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ సర్పంచులు జగన్,అంబటి ప్రభాకర్,కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి,ఇందూరి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,యువ నాయకుడు నవీన్ చారి, చిల్కమర్రి నరసింహ, పీర్లగూడెం మహేష్ గౌడ్,తుప్పర రమేష్,,నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి

- ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



చౌటుప్పల్ మే 25 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఆదివారం రోజున చౌటుప్పల్ మండలంలోని స్థానిక చందన ప్లే స్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మే 21 నుండి 25 వరకు నిర్వహించడం జరిగింది. ఈ రోజు విద్యార్థి ఉద్యమం క్లాస్ ను కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ నిర్మాణం విశిష్టత క్లాసును తాళ్ల నాగరాజు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల నాగరాజు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారం లోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని నిమ్మకు నీరు ఎత్తినట్లు ఈ ప్రభుత్వం వివరిస్తుందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించని దద్దమ్మ ప్రభుత్వమని, విద్యాశాఖ మంత్రి లేక సమస్యలు చెప్పుకుందామంటే వినే నాథుడు లేదని , పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని నాలుగు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ విడుదల కాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రైవేట్ విద్య సంస్థలో లక్షలాది రూపాయలు దోపిడీ కొనసాగుతుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని చౌటుప్పల్ లో ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నమని, లేనియెడల జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెడబోయిన మమత, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు కాసుల నరేష్ ఈళ్ల రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు నరేందర్, భవాని శంకర్, నేహాల్, గాయత్రి, భారత్, శ్రీమాన్, సిద్ధు, వరుణ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని విశేష స్పందన









మేడ్చల్ మే 25 (నగరనిజం న్యూస్) బోడుప్పల్ మునిసిపల్ పరిధి లోని సూరజ్ నగర్ కాలనిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఆదివారం ఉదయము 9.30 గంటలకు సూరజ్ నగర్ కాలని చేర్మన్ డాక్టర్.మహేశు ని లక్ష్మయ్య నేత ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నము ఒంటిగంట వరకు కాలనీ లో స్ట్రీట్ నెంబర్ 12 లో గల పార్క్ ప్రదేశంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిoది.ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో ముఖ్యముగా చిన్నపిల్లలు మరియు మహిళలకు సంబంధించిన వైద్యులు (స్త్రీ నిపుణుల) డాక్టర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హైట్, వెయిట్, బ్లడ్ ప్రెషర్, పల్స్ రేట్ మరియు బాడీ మాస్ ఇండెక్స్ లాంటి ఆరోగ్య పరీక్షలునిర్వహించారు.ఆయా రోగులకు ఆరోగ్య పరంగా వైదులు సలహాలు సూచనలు చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్స్ వారు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అందుబాటులో కి తీసుకొచ్చిన కాలనీ ప్రెసిడెంట్ రవిచంద్రకు కాలనీ వాసులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవిచంద్ర,ప్రధాన కార్యదర్శి కపిల్,కోశాధికారి జగదీష్.సలహా దారులు వెంకటేశ్వరులు,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగట్లో శాస్త్రవేత్తలు .



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనహెూరాబాద్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం, పోతారం , కోనాయిపల్లి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు మండలంలోని రైతుల ముంగిట్లో శాస్త్రవేత్త విత్తనాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి విజయ ప్రొఫెసర్ యూరియా వరి సాగు ఖర్చులను తగ్గించుకోవాలని అవసరం మేరకు రసాయన ఎరువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విత్తనాలు పురుగుమందులు ఎరువులు కొన్నప్పుడు తప్పనిసరిగా రసాయన శుద్ధి తీసుకోవాలని కష్టకాలంలో నష్టకాలంలో ఆహారాన్ని పొందాలని తెలియజేశారు డాక్టర్ ఐ వెంకటేష్ టీచింగ్ అసోసియేట్ మాట్లాడుతూ యూరియా ఎరువు మూడు దఫాలుగా వేసుకోవాలని భాస్వరపు ఎరువును దుక్కిలో వేసుకోవాలని నెలల స్వభావాన్ని బట్టి పొటాష్ ఎరువులు పై పాటుగా వేసుకోవాలని భూమి ఆరోగ్యాన్ని జాగ్రత్తలు కాపాడాలని మందు తర్వాత అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి కృపారాణి పీహెచ్డీ స్కాలర్ వంట మార్పిడి పాటించాలని చెట్లను పెంచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ వ్యవసాయ అధికారిని స్రవంతి, ఏఈఓలు నరేందర్ గౌడ్ , సచిన్ ఆయిల్ ఫామ్ కు సాగును చేపట్టాలని ప్రభుత్వం ప్రోత్సాహాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసి అధిక దిగుబడి పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బి మాధవరెడ్డి సిహెచ్ రజిత పంచాయతీ సెక్రెటరీ స్వామి మరియు 50 మంది రైతులు పాల్గొని వివిధ పంటల్లో సాగు అంశాలపై అవగాహన పొందారు.

# లారీ బైకును ఢీకొట్టడంతో యువకుడు మృతి



కందుకూరు,మే 25 (నగర నిజం) :అతివేగంతో వస్తున్న లారీ బైకును ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది కందుకూరు పోలీస్ శాఖ కథనం ప్రకారం వివరాల ఈవిధంగా ఉన్నాయి.శనివారం సాయంత్రం రామవత్ దేవ్ సింగ్ (24) గాజులబుర్జు తండా, బేగంపేట గ్రామం,కందుకూరు మండలం, రంగా రెడ్డి జిల్లా అనే వ్యక్తి సాయంత్రం తన ఇంటి నుండి ఆక్టివా బైక్ బిఆర్ టిఎస్ 07 ఎచ్ క్యూ 5854 పై కూరగాయలు తీసుకురావడానికి బేగంపేట గ్రామానికి వెళుతుండగా,మార్గ మద్యలో బేగంపేట,రాచులురు గ్రామం దగ్గరలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర రాగానే లారీ బిఆర్ నంబర్ ఎపి 21టియై 6309 గల డ్రైవరు అతివేగముగా,అజాగ్రత్తగా లారీ నడిపి రామవత్ దేవ్ సింగ్ యొక్కఆక్టివ్ బైక్ ని డీ కొట్టడంతో తలకు తీవ్రమైన గాయాలు కాగా, వెంటనే 108 అంబ్యులెన్స్ లో మహేశ్వరం ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గ మద్యలోనే చనిపోయాడని పోలీసులు తెలిపారు.ఇట్టి విషయము పై కందుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ సీతారాం తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో /నగర నిజం, 25 మే 2025.ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.ఆదివారం మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం, ప్రభుత్వ ఆసుపత్రిని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్ మే (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సాయి విద్యా మందిర్ 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ ఒకచోట కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే విద్యార్థులు అందరూ కలిసి ఆనాడు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం సత్కరించారు అలాగే విద్యార్థులు గత మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.అలాగే అందరూ కలిసి వివిధ ఆటలు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సాయి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయులు మూర్తి, శ్రీనివాస్, అలాగే విద్యార్థిని విద్యార్థులు సుచరిత, మధువిన్, స్పందన రేణుక,గీతారాణి, సుభాష్,శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, వినోద్ రెడ్డి,శ్రీనివాస్, గౌస్ కరుణాకర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో ప్రెస్ క్లబ్ స్థలం,నిర్మాణం కొరకు వినతి పత్రం

- గొట్టిముక్కల వెంకటేశ్వరరావు(జీవీర్)కి అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య.



కూకట్పల్లి మే 25,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలం నిర్మాణం కొరకు ఆదివారం రోజు ఉదయం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (జివిఆర్)కి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా (జీవీర్) మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని, జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి,కర్ణ కుమార్, అనిల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేళ ఆప్యాయంగా పలకరించుకుని కరచాలనం చేసుకుని గురువులని గౌరవిస్తూ....



కందుకూరు,మే 25 (నగర నిజం) : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేళ ఆప్యాయంగా పలకరించుకుని కరచాలనం చేసుకుని గురువులని గౌరవిస్తూ సందడి చేసుకున్న వైనం పూర్వ విద్యార్థుల్లో కనిపించింది.1999-2000 కందుకూరు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు ఆదివారం కొత్తగూడ చౌరస్తాలోని శుభం కన్వెన్షన్ హాల్ లో పూర్వ విద్యార్థులందరు కలసి ఆత్మీయ సమ్మేళనం కుటుంబాల పిల్లలతో కలిసి విచ్చేసి పాత జ్ఞాపకాలను చెప్పుకుంటు అందరూ కలిసిమెలిసి భోజనాలు చేసి ఆనందంగా గడపడం జరిగింది.అంతకుముందు పూర్వ విద్యార్థులు కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి గురువులకు పాదాభివందనం చేశారు.సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ శుభం కండిషన్లో చేయడం జరిగింది,కాగా ఇట్టి సమ్మేళనానికి 100 మంది పూర్వ విద్యార్థులు రావడం జరిగింది.అలాగే వారు తమ టీచర్స్ అయినా చారి సార్,పెంటయ్య లక్ష్మారెడ్డి,వెంకటయ్య,సుదర్శన్ రెడ్డి, అయ్యుబ్,ఆనంద్ లను ఎంతోగొప్పగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# తాండూర్ కాంగ్రెస్ పార్టీలో మూడు వర్గాలను ఖండించిన అధ్యక్షులు హబీబ్ లాల, కాంగ్రెస్ నాయకులు




నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 25::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో మూడు వర్గాలుగా ఏర్పడిందని ఓ దిన పత్రికలో వచ్చిన కథనానికి తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీబ్లాల, సీనియర్ నాయకులు ఖండించారు.ఈ సందర్భంగా తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల, పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయంలోమీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం లాంటిదని.. ఎటువంటి వర్గ విభేదాలు లేవని స్పష్టం చేశారు. పార్టీలో విభేదాలు లేవని.. ఎలాంటి అలజడి సృస్టించవద్దని విన్నవించారు. సమావేశంలో శ్రీ కాళికాదేవి దేవాలయం చైర్మన్ బస్వరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, మల్లికార్జున్ , మహమ్మద్ ఇక్బాల్, తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ మతిన్,శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయం సభ్యులు నీరటి రామలింగం, తాండూరు నియోజకవర్గ టీపీసీసీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఖచ్చి ఓవైసి, గౌస్ లాల, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వైద్య శిబిరాలు : ఎల్ఎన్ఆర్

- ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలి
- పెద్దేముల్ లో వైద్య శిబిరానికి విశేష స్పందన
- 200మందికి కంటి పరీక్షలు, 50మంది ఆపరేషన్లు నిమిత్తం హైదరాబాద్ కి తరలింపు..







నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 25:శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎల్ ఎన్ ఆర్ యువసేన వ్యవస్థాపకుడు లొంక నర్సిములు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి డాక్టర్లు క్యాంపుకు వచ్చిన రోగులకు కంటి వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజలు చికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరొకవైపు తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తతంగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,,మాంబాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేష్ , ఎల్ ఎన్ ఆర్ యువసేన సభ్యులు సంగమేశ్వర్, లోంక రాములు వెంకట్, విజయ్, వెంకట్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో

**• దారునివాగు తండాలో మంచినీటి కోసం బోరు వేయించిన లొంక నర్సిములు..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 25:అనేక సంవత్సరాల నుంచి దారునివాగు తండాలో మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న తండా సమస్యను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో .. బోరు వేయించి సమస్యను తీర్చడం సంతోషకరమని తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. అనంతరం తండా వాసులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి, లొంక నర్సిములుకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పరశురామ్, గ్రామస్తులు సురేష్, తారాసింగ్, మెగసింగ్ రాంరెడ్డి, పూర్యనాయక్ , రవీందర్, మోహన్, నరేష్, శివ రాజ్, గోపాల్ తదితరులు పాల్గొ న్నారు.

# శ్రీ కన్వెన్షన్‌లో సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ తమ్ముడు కుమార్తె వివాహం



**నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 25: సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమలింగం తమ్ముడు శ్రీశైలం కుమార్తె వివాహం శ్రీ కన్వెన్షన్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తరఫున క్యాంప్ కార్యాలయం నుండి బాల్రాజ్ గౌడ్, రఘు, అరవింద్, పి.ఏ.సాగర్, నార జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.**

# ఆపరేషన్ సిందూర్" సైనిక చర్య చరిత్రలో గర్వకారణమైన అధ్యాయం



హైద్రాబాద్ మే 25 (నగరనిజం న్యూస్)దేశ భద్రత మరియు గౌరవం విషయంలో భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచానికి గంభీర సందేశాలు పంపించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" సైనిక చరిత్రలో ఒక గర్వకారణమైన అధ్యాయంగా నిలిచిందని, పాకిస్తాన్ మద్దతుతో భారత భూభాగంపై చొరబాటు చేస్తున్న ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా దాడి చేసి వాటిని ధ్వంసం చేసిందని డా. ర్యాగ రిషి అరుణ్ కోఆర్డినేటర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం విలేకరుల సమావేశంలోపేర్కొన్నారు . ప్రపుల్ పొడిశెట్టి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ బీసీ లిబరేషన్ ఫోర్స్ మరియు బీసీ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూభారత్ సేన చేసిన ఆపరేషన్ సిందూర్ లో, పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యాధునిక టెక్నాలజీతో ఉగ్రవాద శిబిరాలను ఒక్కొక్కటిగా నాశనం చేసింది. పాకిస్తాన్, చైనా, టర్కీ దేశాల నుండి దిగుమతి చేసుకున్న డిఫెన్స్ టెక్నాలజీ, డ్రోన్లను కూడా భారత్ సమర్థవంతంగా నిర్వీర్యం చేసింది. ఇది భారత్ సాంకేతికంగా ప్రపంచంలోని ఏ దేశానికీ తీసిపోనిదని మరోసారి నిరూపించింది అని అన్నారు.

**• ఈ నేపథ్యంలో డా. ర్యాగ రిషి అరుణ్ భారత యువతకు కింది పిలుపు ఇచ్చారు:**

భారత యువత కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఇన్నోవేషన్ మిషన్ వంటి పథకాల ఉపయోగం తీసుకొని దేశీయ టెక్నాలజీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రతి యువత రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం వంటి రంగాల్లో స్వదేశీ పరిష్కారాలపై దృష్టి సారించాలి. భారత్‌కి కావలసింది ఆయుధాలు మాత్రమే కాదు ం ఆవిష్కరణలు, ఆత్మవిశ్వాసం, ఆదర్శాల కలయిక!

**• దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిద్దా మన్నారు**

ప్రస్తుతం చాలామంది విదేశీ పర్యటనల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ మన దేశంలోనే చూడదగిన ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈశాన్య భారత రాష్ట్రాలు ం త్రిపురా, మణిపూర్, అసోం, అరుణాచల్ ప్రదేశ్ ం సాంస్కృతికంగా, భౌగోళికంగా, ఆధ్యాత్మికంగా విలక్షణమైనవి. కామాఖ్యా దేవాలయం (అసోం), త్రిపురేశ్వరి దేవాలయం (త్రిపురా), శ్రీగోవిందాజీ ఆలయం (మణిపూర్), తవాంగ్ మఠం (అరుణాచల్ ప్రదేశ్) వంటి ప్రదేశాలు భారత ప్రాచీనతను ప్రతిబింబిస్తాయి. అలాగే కాశీ, అయోధ్య, కేదారనాథ్, ద్వారకా, తిరుపతి, రామేశ్వరం, మాత విష్ణో దేవి వంటి పవిత్ర ప్రదేశాలు భారతీయ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనాలన్నారు.దేశాభిమానం అనేది నినాదంగా కాదు జీవన విధానంగా ఉండాలి అని డా. ర్యాగ రిషి అరుణ్ అన్నారు. భారతమాత సేవలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి అని పిలుపు ఇచ్చారు.

# ఆపరేషన్ సింధూర్‌తో దేశ రక్షణ వ్యవస్థ నిరూపించిన బిజెపి

**• వనపర్తిలో బిజెపి భారీ ఎత్తున ర్యాలీ**

**• బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్**



వనపర్తి జిల్లా:నగర నిజం మే 26జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాం మారణకాండకు ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తిరంగా ర్యాలీ అత్యంత వైభవంగా నిర్వహించారు. వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ అగ్రస్థానంలో దూసుకుపోవడాన్ని ఓర్వలేని ఇస్లామిక్ టెర్రరిస్ట్ రాజ్యాలు కుట్రపూరితంగా పెహల్గాంలో 26 మందిని ఊచ కోత కోసిన ఘటనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు దేశంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లామిక్ టెర్రరిస్టులకు వారికి ఆశ్రయం కల్పిస్తున్న సంస్థలను లక్ష్యం చేసుకుని ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య ద్వారా మే 7 ఉదయం కేవలం 22 నిమిషాల వ్యవధిలో పౌర సమాజానికి విఘాతం కలగకుండా 9 ఉగ్రస్తావరాలను పూర్తిగా నేలమట్టం చేసి వందలాదిమంది టెర్రరిస్టులను అంతమొందించి భారతదేశ రక్షణ వ్యవస్థ యొక్క శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు వారికి మద్దతుగా నిలుస్తున్న బంగ్లాదేశ్ టర్కీ సౌదీ అరేబియా తదితర దేశాల వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా రద్దుచేసి వారి ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినేలా చేశాడని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీలో పార్టీలకతీతంగా విద్యార్థి యువజన కుల ప్రజా సంఘాలు రిటైర్డ్ ఆర్మీ జవాన్లు పెద్ద ఎత్తున పాల్గొని దేశ భద్రత విషయంలో దేశ జవాన్లకు నేను సైతం మద్దతుగా అంటూ తిరంగా ర్యాలీలో పాల్గొనడం ద్వారా మన ఐక్యతను పెంచారని కొనియాడారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు. పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల అరవింద్ కుమార్. బిజెపి రాష్ట్ర నాయకులు – సబి రెడ్డి వెంకట్ రెడ్డి, లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి బి శ్రీశైలం చిత్తారి ప్రభాకర్, గౌని హేమారెడ్డి , రత్నాకర్ రెడ్డి కృష్ణారెడ్డి తపస్ ఉపాధ్యాయ సంఘం అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ చేయూత శ్రీనివాస్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యనారాయణ, రామ్మూర్తి హిందూ రాష్ట్ర మహాసభ జ్యోతి రమణ బచ్చు రాము, కృష్ణ గౌడ్ సామాజిక నాయకులు పోచా రవీందర్ రెడ్డి, బులియన్ మర్చంట్ బంగారు అనిల్, అయ్యప్ప ఆలయ కమిటీ ముత్తు కృష్ణ గురుస్వామి స్నేక్ సొసైటీ చీర్ల కృష్ణసాగర్, మెడికల్ అసోసియేషన్ వినోద్ రామన్ గౌడ్ , కుమారస్వామి, సుమిత్రమ్మ, తిరంగా ర్యాలీ కో కన్వీనర్ కదిరే మధు, ఆగపోగు కుమార్, ఎండి ఖలీల్, అశ్విని రాధ, వారణాసి కల్పన, మని వర్ధన్, సాగర్, బోయల రాము, రాజశేఖర్, ఎద్దుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో ఆరు వార్డు కౌన్సిలర్ హేమా దేవేందర్, ఆధ్వర్యంలో

**• నారాయణగూడ కాలనీ ఇండ్లపై విద్యుత్ హై టెన్షన్ వైర్ల తొలగించిన సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ హేమ దేవేందర్,**





షాద్నగర్ ప్రతినిధి మే 25 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు కౌన్సిలర్ హేమ దేవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై నారాయణగూడ, భవాని నగర్ కాలనీలో ఉన్న విద్యుత్ హై టెన్షన్ వైర్ల సమస్యను కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ స్పష్టంగా వివరించి ఇట్టి సమస్య వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, కాలనీ లోని ప్రతి ఒక్కరు ప్రాణాలు అరిచేతులు పెట్టుకుని భయాందోళన గురవుతున్నారని ఇట్టి సమస్యను పరిష్కరించాలని తనతో విన్నవించుకున్నారని తెలిపారు. హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్యను గత ఎన్నికలలో ఈ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి పరిస్థితి వీక్షించడం జరిగింది. తను గెలిచిన సంవత్సరంలోపు సమస్యకు పరిష్కారం చూపుతానని మాట ఇచ్చాము, ఇప్పుడు మాటకు కట్టుబడి ఉండి సంవత్సరంలోపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేయించామని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ హేమ దేవేందర్ కృషి తో ఇట్టి సమస్యను విద్యుత్ అధికారులతో చర్చించి ప్రజల భద్రత కోసం ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి, క్షణం ఆలస్యం ఆలస్యం చేయకూడదని అనిపించిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని సంబంధిత ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం జరిగిందని తెలిపారు. డ్రైనేజ్, వీధి దీపాలు, రోడ్డు మరమ్మతులు వంటి పనులు ప్రారంభమయ్యాయి. ప్రజల నుంచి వస్తున్న స్పందనతో సంతోషంగా ఉన్నామని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తిరిగి రాకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఇది ప్రజలకు ఇచ్చిన మాట ఈ సమస్య వల్ల ప్రజలు పడిన ఇబ్బందులు చూస్తే బాదేసేది ఎమ్మెల్యే ఇట్టి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో సహకరించారని ఆనంద వ్యక్తం తెలిపారు. ప్రజల భద్రత కోసం మేము ఇదే రీతిలో పనిచేస్తూనే ఉంటామని కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, జంగ నరసింహ,కౌన్సిలర్స్ ఏమో దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జయమ్మ జనార్ధన్ చారి,మాజీ సర్పంచులు జగన్,అంబటి ప్రభాకర్,కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి,ఇందూరి శ్రీనివాస్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,యువ నాయకుడు నవీన్ చారి, పీర్లగూడెం మహేష్ గౌడ్, బాలరాజు గౌడ్, చిల్క మారి నరసింహ, మంకాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా: నగర నిజం మే 26వనపర్తి పట్టణం 13వ వార్డుకు చెందిన శ్రీహరి గత కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారుజిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం నాడు వారి నివాసానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారుప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారుమెరుగైన చికిత్స తీసుకోవాలని అందుకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే బాధితుడికి భరోసా కల్పించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలుసుకుందాం- కలిసి నడుద్దాం

## డాక్టర్ బండి సాయన్న గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు, గోపా.




మెదక్ బ్యూరో/ నగర నిజం: మెదక్ జిల్లా గోపా కమిటీ సర్వ సభ్య సమావేశం బైరయ్య కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ దగ్గర, పిల్లి కొటాల్, చేగుంట రోడ్ నందు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి పిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్, సభాధ్యక్షులుగా గత అడహక్ కమిటీ కన్వీనర్ కొండన్ సుభాష్ చందర్ గౌడ్ అధ్యక్షులు గా వ్యవహరించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హజరై మాట్లాడుతూ గోపా ను రైలు ఇంజన్ తో పోల్చుతూ ఏ విధంగా రైలు ఇంజన్ అన్ని బోగీలను కలుపుకుని ఎలాంటి అవరోధాలు లెక్క చేయకుండా సురక్షితంగా గమ్య స్థానం చేర్చుతుందో అలాగే "గోపా" కూడా గౌడ జాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచుతూ జాతి మొత్తాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్ళడానికి దోహదం చేస్తుంది అని వివరిస్తూ, ఒకరితో మరొకరి కి పరిచయాలు పెంచుతూ మనలను ఏకం చేసే మహోన్నతమైన వేదిక అని వివరించడం జరిగినది. అలాగే ఈరోజు గౌడ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( గోపా ) మెదక్ జిల్లా శాశ్వత నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికల్లో మెదక్ జిల్లా కమిటీ తరపున డాక్టర్ మండల పెంటా గౌడ్ ను రాష్ట్ర కమిటీ లోకి తీసుకోవడం జరిగినది.

**• జిల్లా కమిటీ లో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖులు:**

జిల్లా అధ్యక్షులు గా కొండన్ సుభాష్ చంద్రా గౌడ్, ప్రధాన కార్యదర్శి గా శెగ్గరి వెంకట క్రిష్ణా గౌడ్, కోశాధికారిగా కొండ శంతన్ గౌడ్, ఉపాధ్యక్షులు గా, గూడూరి శంకర్ గౌడ్, దొంతి ప్రసన్నకుమార్ గౌడ్, డాక్టర్ కందునూరి బిక్షపతి గౌడ్, రాజు గౌడ్, శివనూరి శోభన్ గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా: యాదారం రాములు గౌడ్, అక్కంగారి రవిందర్ గౌడ్, ఆరెళ్ళ అరవింద్ గౌడ్, శిల్పాశెట్టి గంగాధర్ గౌడ్ లు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు: యాదగిరి గౌడ్, మంగా భూషన్ గౌడ్, సిద్ధి రాములు గౌడ్, మదునాల స్వామి గౌడ్, కన్న పురం క్రిష్ణ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర గోపా కమిటీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ వి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు: ముద్ద గౌని రాం మోహన్ గౌడ్, చెక్కిళ్ళ మధుసూదన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్ లు, పాల్గొని ప్రసంగించారు.

# షాద్ నగర్ కాంగ్రెస్ మైనార్టీ నేత అంజద్ గోరి ఘనంగా కుమారుడి వలిమా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మే 25 నగర నిజం షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అంజద్ గోరి కుమారుడు ఫైజల్ గోరి వివాహ వలిమా వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ ఆరంఘర్ లోని క్వీన్స్ ప్యాలెస్ లో జరిగిన వలీమా వేడుకలకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి, జర్నలిస్టు కెపి, పోలీసు ఉన్నతాధికారులు ఫజలుర్ రహమాన్, జిలానీ, మదలాపురం ఎంపీటీసీ మరో కుమార్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త అక్రమ్, విద్యావేత్తలు విశ్వనాథ్, స్వామి, మురళీమోహన్ అప్పి, కొత్తపేట ఉస్మాన్, రఫీ, కృష్ణ మహేష్ ప్రజాసేన అధ్యక్షులు ఖాదర్ గోరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాష, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, జర్నలిస్టులు మన్సూర్ అలీ ఖాన్, సలీం, ఫెరోజ్, హఫీజ్, షాహిర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున జరిగిన వేడుకలకు ఇంకా హైదరాబాద్, సౌదీ, యుఏఈ తదితరులు పాల్గొన్నారు.ం

# ఒకే దేశం ఒకే ఎన్నిక

- ప్రజాస్వామ్యంలో సమర్థతకు పునాది
- బిజెపి నాయకుడు సంగేరి మల్లేష్



మొయినాబాద్ మున్సిపాలిటీ మే, 25 ( నగర నిజం ) మున్సిపల్ పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు సంగేరి మల్లేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనేది ప్రజల చేతుల మీదుగా పరిపాలన సాగే వ్యవస్థ. దీనిలో పారదర్శకత, సమర్థత, స్థిరత్వం కీలక అంశాలు. అయితే, ఇటీవలి కాలంలో భారతదేశంలో తరచూ జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల వల్ల ఈ విలువలు పలు విధాలుగా ప్రభావితమవుతున్నాయి. ఈ పరిస్థితిలో "ఒకే దేశం – ఒకే ఎన్నిక" విధానం చర్చనీయాంశంగా మారింది. దీని చరిత్ర, ప్రస్తుత పరిస్థితి, ప్రయోజనాలు, సవాళ్లు, పరిష్కార మార్గాలను విశ్లేషిద్దాం చరిత్రను తిరగేస్తేభారతదేశం స్వాతంత్ర్యం అనంతరం తొలితరంలో (1952, 1957, 1962, 1967) దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగేవి. అప్పట్లో ఇది సహజసిద్ధంగా జరిగిన ప్రక్రియగా ఉండేది. కానీ 1968–69లో, పంజాబ్, బీహార్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల్లో రాజకీయ అస్థిరతలు, సంకీర్ణ ప్రభుత్వాల విఫలతల కారణంగా అసెంబ్లీలు రద్దయ్యాయి.1971లో, ప్రధాని ఇందిరా గాంధీ తన మైనారిటీ ప్రభుత్వాన్ని బలపర్చుకునే ఉద్దేశంతో లోక్‌సభను ముందస్తుగా రద్దు చేశారు. దీంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల సమకాలీనత పూర్తిగా విచ్ఛిన్నమైంది.1975లో, దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించబడింది. ఇది రాజ్యాంగ వ్యవస్థలో తీవ్రమైన ప్రభావాన్ని చూపింది.1977 తర్వాత నుండి అసెంబ్లీలు, లోక్‌సభ వేర్వేరు సమయాల్లో ఎన్నికలు ఎదుర్కొంటున్నాయి.1999 నివేదిక జీవన్ రెడ్డి కమిషన్ సిఫారసులుఅటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆదేశించిన న్యాయ కమిషన్ నివేదికలో "ఒకే దేశం, ఒకే ఎన్నిక"ను సూచించింది. ముఖ్యంగా:ఒకే సమయంలో ఎన్నికల వల్ల వనరుల వినియోగం సమర్థవంతం అవుతుంది. చట్టసభల కాలపరిమితులు సరిగ్గా సెట్ చేస్తే సమకాలీనత సాధ్యమే.దశల వారీగా అమలు చేసి ప్రయోగాత్మకంగా ముందుకెళ్లవచ్చు.

**ప్రస్తుతం పరిస్థితి ఏమంటుంది?**

ఇప్పుడు భారత్‌లో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయి. దీని ప్రభావాలు 1.పాలనా వ్యవస్థపై ప్రతికూల ప్రభావంఎన్నికల సమయంలో మోడల్ కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయలేకపోతుంది.2. ఎన్నికల ఖర్చుల పెరుగుదల ్ప్రతి ఎన్నికకి సుమారుగా ?8,000 కోట్లు నుండి ?12,000 కోట్లు ఖర్చవుతోంది.ఎన్నికల మొత్తం ఖర్చు భారతదేశ జిడిపి లో సుమారుగా 1.5%, అంటే దాదాపు ?37,000 కోట్లు.ఈ మొత్తం స్వీడన్ దేశం ఆరోగ్య రంగానికి కేటాయించే సంపూర్ణ బడ్జెట్‌కి సమానం.3. ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల నాయకులు పార్టీల మధ్య మారే ప్రక్రియ కొంతవరకు నియంత్రించబడవచ్చు.రాజకీయ పార్టీల దృష్టి మారడం,పాలన కంటే ఎన్నికల విజయం, ప్రచార కార్యక్రమాలపైనే దృష్టి పెరుగుతోంది.4. ప్రజల్లో ఓటింగ్ అలసత్వంతరచూ ఎన్నికలు జరిగే సమయంలో ఓటింగ్‌పై ప్రజల ఆసక్తి తగ్గిపోతుంది. ఇది ప్రజాస్వామ్యానికి హెచ్చరిక.
ఒకే దేశం ఒకే ఎన్నిక: సమగ్ర ప్రయోజనాల పరంపర ఖర్చు తగ్గింపు: కేంద్రం, రాష్ట్రాలు, ఎన్నికల కమిషన్‌పై ఆర్థిక భారం తగ్గుతుంది.పాలనా నిరంతరత: ఎటువంటి ఆపదలేక, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతాయి.రాజకీయ స్థిరత్వం: 5 ఏళ్ల పదవీకాలం నిశ్చితంగా ఉండటంతో పాలనకు స్పష్టత వస్తుంది.నైతిక స్పష్టత: ఓటర్లు సమగ్రంగా దేశ, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ఆధారంగా ఓటు వేయగలుగుతారు.ప్రశాంతమైన వాతావరణం: ఎన్నికల కోలాహలం, క్షిపణీ రాజకీయాలు తగ్గుతాయి.ముఖ్యమైన పరిష్కార సూచనలురాజ్యాంగ సవరణలు చేయాలి.సమన్వయ వ్యవస్థ రూపొందించాలి: రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితుల సమన్వయం కోసం స్పష్టమైన ప్రణాళిక అవసరం.పొలిటికల్ కన్సెన్సస్ తప్పనిసరి: అన్ని పార్టీల మధ్య చర్చల ద్వారా సామరస్యంగా నిర్ణయం తీసుకోవాలి.్ఫేజ్ వైజ్ అమలు: ఒకేసారి పూర్తిగా కాకుండా దశల వారీగా అమలు ప్రారంభించవచ్చు.ముగింపు: మార్పు అవసరం మార్గం స్పష్టంప్రతి ఏడాది ఎక్కడో ఒకచోట జరుగుతున్న ఎన్నికల వల్ల పాలనా వ్యవస్థలో వచ్చిన మౌన్యత, ప్రజల్లో విసుగు, రాజకీయ పార్టీల్లో రాజనీతి మాత్రమే దృష్టిలో పెట్టుకున్న విధానంఇవన్నీ పరిశీలించినప్పుడు ఒకే దేశం ఒకే ఎన్నిక మార్గం దేశానికి అవసరమైన సంస్కరణలా కనిపిస్తుంది. ఇది ప్రజాస్వామ్యానికి గౌరవం ఇచ్చే మార్గం, పాలనలో సమర్థతను పెంచే పథం, ఖర్చులను తగ్గించి అభివృద్ధికి దోహదపడే మార్గదర్శి మార్పు. భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు కోసం, ఈ సంస్కరణపై సమగ్ర చర్చ అవసరం. ప్రజల వాదనలు, రాజకీయ పార్టీల దృక్కోణాలు, చట్టపరమైన అంశాల్ని సమన్వయం చేస్తూ ఒక విలువైన నిర్ణయాన్ని తీసుకోవాలి. ఇప్పుడే ఆ మొదటి అడుగు వేయాల్సిన సమయం.

# విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి.
- రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం విత్తన సంస్థల, డీలర్ల బాద్యత.



మెదక్ బ్యూరో/ నగర నిజం మెదక్ జిల్లా ఎస్పీ . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ .నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారు, అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ ఒక ప్రకటనలో కోరారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది. కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ గారు విజ్ఞప్తి చేసినారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఇతర జిల్లాల నుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, యూ డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని లివ్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నిశాంత్

మెదక్ బ్యూరో: తూప్రాన్: ఆయిల్ పామ్ పంట సాగుతో రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని లివ్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నిశాంత్ అన్నారు. శనివారం మనోహరాబాద్ మండలంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి, మొక్క జొన్న, పత్తి పంటల్లో స్వల్పకాలికంగా ఆదా యాన్ని పొందుతున్నప్పటికీ దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్పామ్ సాగుతోనే సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం డ్రిప్ కు మరియు మొక్కలకు అధిక మొత్తంలో రాయితీలను ఇవ్వడం వలన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు.ఆయిల్ పామ్ పంట సాగు చేయడం వలననాటిన మూడు సంవత్సరాల తరువాత నుండి 35 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం ప్రతి నెల కి పొందవచ్చు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అనగా పంట సాగుకు కావాల్సిన డ్రిప్ ఎకరాకి వాళ్ళకి 100% సబ్సిడీ. వాళ్ళకి 90 % సబ్సిడీ అందించడం జరుగుతుంది. అలానే పంట సాగుకు ఒక ఆయిల్ పామ్ మొక్క కేవలం 20 రూపాయలకు మాత్రమే సబ్సిడీ లో పొందవచ్చు.ఏ పంటకి లేని విధంగా ఈ పంటలో మనం ఎకరానికి 4200 రూపాయలు ప్రతీ సంవత్సరం ఉద్యాన శాఖ అంతర పంటల సాగుకు అందిస్తుంది. పంట ఫలసాయం మధ్య దళారీలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారిచే నేరుగా కొనుగోలు చేసిన తర్వాత 10 రోజుల్లో పేమెంట్ రైతుల ఖాతాలో నేరుగా జమ చేయబడుతుందని అంతర పంటల ద్వారా ఆదాయం (వరి తప్పించి ఏ పంట అయినా అంతర పంటగా వేసుకోవచ్చు) ఆదాయం పొందవచ్చని తెలిపారు. సదస్సులో వ్యవసాయ అధికారి స్రవంతి మరియు రైతులు ఉన్నారు. ఆయిల్ పామ్ పంట పైన అసక్తి గల రైతులు సంప్రదించవలసిన నంబరు 89777 25910(నిశాంత్ ఆయిల్ ఫామ్ ఆఫీసర్)..

# ప్రశాంతంగా జిల్లాలో గ్రామ పాలన అధికారి పరీక్ష

- ముగిసింది : డి.ఆర్.ఓ భుజంగరావు




మెదక్ బ్యూరో /నగర నిజం, 25 మే 2025ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన. గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పగడబ్బందిగా నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షకు 104 పరీక్ష రాయాల్సి ఉండగా 79 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.25 మంది అనివార్య కారణాలవల్ల అభ్యర్థులుపరీక్షకు హాజరు కాలేదని చెప్పారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని చెప్పారు.ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 104 మంది అభ్యర్థులకు గాను 79 మంది హాజరైనారని తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి,కలెక్టరేట్ ఏవో యూనస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమస్యలు విని పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తామని హామీ: మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ ఉమ్మడి మండలాల కార్యకర్తల సమావేశానికి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన మెదక్ జిల్లా ఇన్చార్జ్ మెట్టు సాయికుమార్ వరప్రసాద్ విచ్చేసి కార్యకర్తల సమస్యలు విని పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిటుకుల మైపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, నవీన్ ముదిరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ సాక్స్ డైరెక్టర్ జావిద్ భాషా, నాగరాజు గౌడ్ వెంకటేష్ లు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ ఆర్.బీ నగర్‌లో కారెక్కిన మహిళలు, యువకులు

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- గులాబీ పార్టీ సీనియర్ నాయకురాలు మడపతి పరమేశ్వరి నరేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గూటికి చేరిన మహిళలు, యువకులు







రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి):తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానాలకు త్వరలోనే ఉప ఎన్నికలు రావచ్చుననే ఊహగానాల నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గులాబీ పార్టీ దూకుడుగా వెళ్తోంది. ఈ మేరకు నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటిస్తున్న బీఆర్ఎస్ యువ నేత నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... ఇతర పార్టీల నుండి కారెక్కే వారిపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీలో పర్యటించిన కార్తీక్ రెడ్డి.... వివిధ పార్టీలకు చెందిన పలువురు మహిళలు, యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఆర్.బి నగర్ కాలనీకి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు మడపతి పరమేశ్వరి నరేందర్ తో పాటు పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో ఆర్బీ నగర్ కాలనీకి చెందిన వివిధ పార్టీల మహిళలు, యువకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబి తీర్థం పుచ్చుకున్నారు.వీరికి మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు, గులాబీ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఉప ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అనే ఊహాగానాల నేపథ్యంలో నేపథ్యంలో నియోజకవర్గంలో కార్తీక్ రెడ్డి విస్తృత పర్యటనలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్బి నగర్ కాలనీలో పర్యటించి పలువురిని గులాబీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బూరుకుంట సతీష్, పార్టీ సీనియర్ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, చిన్న గండు రాజేందర్, బైరమోని మల్లేష్ ముదిరాజ్,మడపతి పరమేశ్వరి నరేందర్, మహమ్మద్ గౌస్ పాషా, ఆర్కె రమేష్, వెంకట్ రెడ్డి, చిన్న గండు భాస్కర్, చిలకమర్రి పరంధాములు, గుంటి చరణ్, వీరాచారి (సుల్తాన్ పల్లి మాజీ వార్డు సభ్యులు) తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరమేశ్వరి నరేందర్‌కు బుచ్చిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

- శాలువా కప్పి అభినందనలు తెలిపిన మాజీ కౌన్సిలర్ పుష్పలత బుచ్చిరెడ్డి



రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన గులాబీ పార్టీ సీనియర్ నాయకురాలు, త్రినేత్ర ఫౌండేషన్ అధ్యక్షురాలు మడపతి పరమేశ్వరి నరేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు స్థానిక మాజీ కౌన్సిలర్ దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి. ఈ మేరకు ఆదివారం నాడు ఆమె నివాసానికి వెళ్లిన పుష్పలత బుచ్చిరెడ్డి... శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు పార్టీ శ్రేణులు అభిమానులతో పాటు కుటుంబ సభ్యుల సమక్షంలో పరమేశ్వరి నరేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చి పరమేశ్వరి నరేందర్ కు అభినందనలు తెలిపారు. ఈ నేపథ్యంలో గులాబీ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక బాజీ కౌన్సిలర్ పుష్పలత బుచ్చిరెడ్డి పరమేశ్వరి నరేందర్ నివాసానికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో పరమేశ్వరి నరేందర్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# రోడ్డు విస్తరణలో నష్టపోతున్న పేదలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి : సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్



కొల్లాపూర్ మే 24 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)పాన్ గల్ మండలంలోని రేమద్దుల గ్రామంలో డబల్ రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న పేదలందరితో ల్ సి పి ఎం కార్యాలయంలో సమావేశం జరుగింది. ప్రజలందరి అభిప్రాయాలు సేకరిస్తూ సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఎం డి జబ్బార్ మాట్లాడుతూ.... బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వం ఇస్తానంటున్న ఇందిరమ్మ ఇండ్లలో మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయాలని అలాగే కొత్త చెరువు అలుగుకు బ్రిడ్జి నిర్మాణం చేయాలి అలుగు నుంచి నల్లకుంట అలుగు వరకు సి సి రోడ్డు నిర్మాణం చేయాలి అలాగే వేస్తున్న రోడ్డు పనులు నాసరికంగా లేకుండ నాణ్యతతో జరపాలని పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంటి వెంకటయ్య భగత్, వెంకటయ్య, ఖాజా , మల్లేష్ ,భాస్కర్, భాస్కర్ గౌడ్ ,నిరంజన్, నిరంజన్ అన్నే తిరుపతయ్య బిచ్చన్న నీలం బాలస్వామి రోడ్డు విస్తరణ నష్ట బాధితులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు
- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో వెలుగులు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ లక్ష్మారెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ లక్ష్మారెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నూతన వధూవరులు




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,26,(నగర నిజం): మెదక్ ఉమ్మడి జిల్లాలో పెళ్లయిన నూతన వధూవరులు మన దేవుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తరువాత తమ ఇంటికి వెళ్లడం మన ప్రజ్ఞాపూర్ నుంచి మొదలైంది ఇప్పుడు చాలా గ్రామాల్లో ఇలా చేస్తున్నారు కానీ దీన్ని మొదలు పెట్టిన ముందు మనమే అలాగే ఈరోజు వివాహం చేసుకున్న కొడకండ్ల గ్రామవాసి కుక్కల మహేష్ మరియు లావణ్య వారు వారి ఇంటికి వెళ్లే దారిలో మన ప్రజ్ఞాపూర్ లో ఆగి మన అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేయడం జరిగింది. వారు మన అంబేద్కర్ విగ్రహం అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు పెరిక పరశురాం,రాయపోలు పరుశురాం వచ్చేవరకు దాదాపుగా 15 నిమిషాల వరకు ఆగి వారు వచ్చిన తర్వాత ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. వాళ్లు ఇలా చేయడం మన కులానికి చాలా గర్వకారణం. ఈ కార్యక్రమంలోమాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి పిట్టల రాజు, కోడిమల్ల ప్రసాద్ మౌర్య, బోనగిరి సురేష్ మౌర్య, ఎర్ర ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల సాకారం

- పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న
- పోచారంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు మేలు చేకూరుతుందని చెప్పారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. పోచారం గ్రామానికి 24 ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అర్హత ఉండి ఇల్లు రానివారికి రెండో విడతలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఎండీ యూసుఫ్ అలీ



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ముస్లిం మైనార్టీ కమిటీ నూతన అధ్యక్షుడిగా మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ యూసుఫ్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలోని నూర్ మసీద్ లో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా యూసుఫ్, గౌరవ అధ్యక్షులుగా జానీపాష, సలాంబాయ్, ప్రధాన కార్యదర్శిగా బాబు మీయా, ఉపాధ్యక్షులుగా ఇస్మాయిల్, ఫయాస్, ఆసీఫ్ ఖాన్, ప్రధాన సలహాదారులు జిలానీ బాయ్, అక్బర్ బాయ్, సోషల్ మీడియా కార్యదర్శులుగా ఖాజా, హఫేజ్, కోశాధికారిగా జహంగీర్, మరో 11 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ అలీ మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. మైనార్టీలకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మైనార్టీల సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. మైనార్టీలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ముస్లిం సోదరులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ముస్లిం సోదరులు తదితరులున్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి, కామరావతి దేవిల పండుగ కుర్మ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ బీరప్ప ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ బీరప్ప స్వామిని, కామరావతి దేవిలను వేడుకున్నట్లు తెలిపారు. బీరప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తదితరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, మాజీ ఎంపీటీసీ శారద శంకర్, గ్రామస్థులు వెంకట్ రెడ్డి, బోడ అబ్బయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కుర్మ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తోడే అడివయ్య పోరాటం స్ఫూర్తిదాయకం : జేబీ రాజు



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : తోడే అడివయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని దళిత సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జేబీ రాజు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి గార్డెన్ లో తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు తోడే అడివయ్య 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేబీ రాజు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో అడివయ్య కీలకమైనపాత్ర పోషించారని తెలిపారు. తోడే అడివయ్య స్ఫూర్తి, పట్టుదల త్యాగం ఎంతో గొప్పదని తెలిపారు. తోడే అడివయ్య భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆడివయ్య స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. తోడే అడివయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు భారత రాజ్యాంగం ప్రమాదంలో కూరుకుపోయిందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తోడే అడివయ్య పోరాట స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, నాయకురాలు ఝాన్సీ, జ్యోతి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్, మున్సిపల్ కార్యదర్శి ఏల్లేష్, బండి సత్తన్న, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

NN NEWS

నగరనిజం